ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ వివాదంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యల కు నిరసనగా ప్రతిపక్షాల ఆందోళనల మధ్య పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

2. NDA పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక సమావేశం మంగళ్ మిలన్ ఈ ఉదయం పార్లమెంట్ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు, ఇతర నేతలు హాజరయ్యారు.

3. హబ్ అండ్ స్పోక్ మోడల్ ద్వారా 2030 నాటికి దేశంలో నాలుగు లక్షల ఉద్యోగాలు లభిస్తాయని, 30 బిలియన్ డాలర్ల ఆర్థిక కార్యకలాపాలు సృష్టించబడతాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

4. ఈరోజు ప్రపంచ హెపటైటిస్ దినాన్ని పాటిస్తున్నారు.

**LS - RS - ADJOURN**

నీట్ వివాదంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యల కు నిరసనగా ప్రతిపక్షాల ఆందోళనల మధ్య పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభం కాగానే , 23వ కామన్వెల్త్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన పారా-అథ్లెట్ శర్మిలా ధంకర్‌ను స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. రజత పతకాలు సాధించిన సర్వేష్ కుషారే, వల్లూరి అజయ్ బాబు, జ్ఞానేశ్వరి

యాదవ్, కాంస్య పతకాలు గెలుచుకున్న శిల్పా శైల , బింద్యారాణి దేవిలను కూడా బిర్లా అభినందించారు. కెనడాలో జరిగిన 'వరల్డ్ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ 2026' గెలుచుకున్న అనాహత్ సింగ్‌ను కూడా ఆయన అభినందించారు. దేశానికి గౌరవం , కీర్తి ప్రతిష్టలు తెచ్చిన అథ్లెట్లందరితో పాటు , వారి కోచ్‌లు , కుటుంబ సభ్యులను కూడా స్పీకర్ అభినందించారు. ఆ తర్వాత , ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించగా, నిరసనల సమయంలో విద్యార్థులపై జరిగినట్లు చెబుతున్న పోలీసు చర్యపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. సభ సజావుగా సాగాలని , 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, 2026'పై అర్థవంతమైన చర్చ జరగాలని స్పీకర్ అన్నారు.

బైట్ ... ఓం బిర్లా, స్పీకర్

అయినప్పటికీ గందరగోళం సద్దుమణగకపోవడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ జీరో అవర్ ప్రారంభించినప్పుడు, నీట్ వివాదంపై విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యలపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. గందరగోళం కొనసాగడంతో చైర్మన్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

**BIHAR---NEET-PROTEST-AMNESTY**

నీట్ పరీక్షకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదు చేసిన కేసులు, ఇతర చట్టపరమైన చర్యలను ఉపసంహరించుకోవాలని బీహార్, అస్సాం ప్రభుత్వాలు నిర్ణయించాయి. జూలై 26వ తేదీ సాయంత్రం 6 గంటల కంటే ముందు ఆందోళనకారులపై నమోదైన అన్ని FIRలు, క్రిమినల్ ఫిర్యాదులు , షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవడానికి తక్షణమే చట్టపరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని బీహార్ హోం శాఖ హామీ ఇచ్చింది. ఈ కేసుల విషయమై జరిగిన అన్ని అరెస్టులు , నిర్బంధాలను సమీక్షించాలని , అరెస్ట్ అయిన వారి విడుదలను వేగవంతం చేయాలని అస్సాం ప్రభుత్వం కూడా అధికారులను ఆదేశించింది.

**NSD**

**DAY NDA MEETING**

NDA పార్లమెంటరీ పార్టీ వ్యూహాత్మక సమావేశం మంగళ్ మిలన్ ఈ ఉదయం పార్లమెంట్ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ , కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , ఇతర నేతలు హాజరయ్యారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో కూటమి పూర్తి ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో ప్రతి మంగళవారం ఈ సమావేశాలు నిర్వహిస్తారు. తృణమూల్ కాంగ్రెస్ నుండి విడిపోయిన వర్గానికి చెందిన ఎంపీలు, కొత్తగా ఏర్పాటైన 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ' సభ్యులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

గత సమావేశం ఈనెల 21న జరిగింది. ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా భ విష్యత్తులో జరిగే పరీక్షల్లో పేపర్ లీకేజీలను నిరోధించడానికి భాగస్వాములందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే , ఇటీవల జరిగిన NEET పరీక్ష పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , దేశ యువత ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పునరుద్ఘాటించారు.

**NSD**

**NAIDU-HUB & SPOKE AVIATION**

హబ్ అండ్ స్పోక్ మోడల్ ద్వారా 2030 నాటికి దేశంలో దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు లభిస్తాయని, అలాగే 30 బిలియన్ డాలర్ల అదనపు ఆర్థిక కార్యకలాపాలు సృష్టించబడతాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈరోజు పంజాబ్‌లోని అమృత్‌సర్ శ్రీ గురు రామ్ దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హబ్-అండ్-స్పోక్ విమాన సర్వీసు ప్రారంభోత్సవం సందర్భంగా ఒక వీడియో సందేశంలో మంత్రి మాట్లాడుతూ... ఈ మోడల్ కేవలం విమానయాన రంగానికి సంబంధించింది మాత్రమే కాదని ,

దేశానికి ఒక పెద్ద ఆర్థిక అవకాశమని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమృత్‌సర్ విమానాశ్రయం నుండి ఏడు అంతర్జాతీయ గమ్యస్థానాలకు మాత్రమే కనెక్టివిటీ ఉం డేదని, ఈ హబ్-అండ్-స్పోక్ సర్వీస్ ప్రారంభంతో దాదాపు 20 అంతర్జాతీయ గమ్యస్థానాలకు అనుసంధా నం ఏర్పడుతుందని వివరించారు.

బైట్ ... కె. రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి

NSD

**BRICS CULTURE MEET**

ప్రతిష్టాత్మక బ్రిక్స్ సాంస్కృతిక సదస్సు వచ్చే నెల 5 నుండి 8 వరకు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగు తుంది. ఈ సదస్సులో బ్రిక్స్ సభ్య దేశాల సాంస్కృతిక శాఖ మంత్రులు , ప్రతినిధి బృందాలు పాల్గొంటారు. వారు సంస్కృతికి సంబంధించిన పలు అంశాలపై చర్చి స్తారు. ఈ సందర్భంగా ప్రతినిధులు గిరిజన మ్యూజియం , స్టేట్ మ్యూజియం, వాన్ విహార్, ఇందిరా గాంధీ రాష్ట్రీయ మానవ్ సంగ్రహాలయాలను, అలాగే సాంచి స్తూపాన్ని సందర్శిస్తారు. డివిజనల్ కమిషనర్ కరమ్‌వీర్ శర్మ ఈ సదస్సు ఏర్పాట్లను సీనియర్ అధికారులతో కలిసి సమీక్షించారు. భారతదేశ సంస్కృతి , సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన అన్ని శాఖలను కోరారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ శాఖలు ఒకరితో ఒకరు సన్నిహిత సమన్వయంతో పనిచేయాలని కూడా ఆదేశించారు.

NSD

**WORLD HEPATITIS DAY**

ఈరోజు ప్రపంచ హెపటైటిస్ దినా న్ని పాటిస్తున్నారు . 2030 నాటికి ఈ వ్యాధి ని నిర్మూలించడానికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సంరక్షణ అడ్డంకులను తొలగించడంపై దృష్టి సారిస్తూ, ఈ సంవత్సరం "హెపటైటిస్ - లెట్స్ బ్రేక్ ఇట్ డౌన్" అనే ఇతివృత్తాన్ని ఎంపిక చేశారు. హెపటైటిస్ బి వైరస్ ను కనుగొనడంతో పాటు, దానికి రోగనిర్ధారణ పరీక్ష, వ్యాక్సిన్‌ను

అభివృద్ధి చేసిన నోబెల్ బహుమతి గ్రహీత , శాస్త్రవేత్త డాక్టర్ బరూచ్ బ్లంబర్గ్ పుట్టినరోజై న ఈరోజును ఈ దినోత్సవంగా ఎంచుకున్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రతి పౌరుడూ కలిసికట్టుగా కృషి చేసి పచ్చని , ఆరోగ్యకరమైన, మరింత స్థిరమైన భవిష్యత్తును నిర్మించాలని పిలుపునిచ్చారు.

**NSD**

**CWG - MEDALS**

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పారా షాట్‌పుటర్ శర్మిలా ధంకర్, గ్లాస్గోలో జరిగిన మహిళల షాట్ పుట్ F57 ఈవెంట్‌లో 9.81 మీటర్ల సీజన్ అత్యుత్తమ ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. దీనితో కామన్వెల్త్ గేమ్స్ పారా-అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా శర్మిల చరిత్ర సృష్టించారు. మరోవైపు, స్కాట్స్ టౌన్ స్టేడియంలో జరిగిన పురుషుల హైజంప్ ఈవెంట్‌లో భారత హైజంపర్ సర్వేష్ కుషారే రజత పతకాన్ని సాధించారు. వెయిట్‌లిఫ్టర్లు వల్లూరి అజయ్ బాబు , జ్ఞానేశ్వరి యాదవ్ చెరో రజత పతకాన్ని సాధించారు. మహిళల షాట్ పుట్ F57 ఈవెంట్‌లో షాట్‌పుటర్ శిల్పా శైల కాంస్య పతకాన్ని దక్కించుకుంది. దీంతో, గ్లాస్గో 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో భారతదేశం మొత్తం పతకాల సంఖ్య 10కి చేరింది. ఇందులో 2 స్వర్ణాలు, 5 రజతాలు, 3 కాంస్య పతకాలు ఉన్నాయి.

**NSD**

**GAURAV : GOPAL** **DPP**
**28.07.2026**

**LS - RS - ADJOURN**

Both the Houses of Parliament have been adjourned till 2:00 PM following opposition uproar over alleged police action during students' protest over NEET issue.

When the Lok Sabha began its proceedings at 11 AM, Speaker Om Birla congratulated Para-athlete Sharmila Dhankar on winning gold medal at the 23rd Commonwealth Games. Mr Birla also congratulated Sarvesh Kushare, Valluri Ajaya Babu and Gyaneshwari Yadav for winning silver medals, and Shilpa Shyla and Bindyarani Devi for clinching bronze medals.

He also applauded Anahat Singh on winning World Junior Squash Championship 2026 in Canada. The Speaker also congratulated all the athletes who have brought honour and pride to the country, as well as to the coaches and their family members.

Later, when Mr Birla tried to take up Question Hour, the Opposition members started sloganeering over the alleged police action against the students during the protest.

The Speaker said the House should function smoothly, engage in meaningful dialogue and deliberate on the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026. Mr Birla urged the government and the opposition to build a consensus and begin discussion on the bill. He said, no matter how significant the issue may be, there should be no disruption during Question Hour. The Speaker said that Parliament is a place for discussion and dialogue and a positive message should go across the country.

**(BYTE - OM BIRLA)**

As the uproar continued, the Speaker adjourned the House till 2:00 PM.

The Rajya Sabha also adjourned till 2:00 PM over the same issue. When the House assembled at 11 AM, Several Union Ministers laid the paper on the table of the House. The report of the Department-related Parliamentary Standing Committee on Consumer Affairs, Food and Public Distribution was also presented. When Chairman C P Radhakrishnan took up Zero Hour, the members of the opposition started sloganeering over alleged police action during students' protests over the NEET issue. As the pandemonium continued, the Chairman adjourned the House till 2:00 PM.

**<><>DIPENDRA/ANUPAM/MAIL/1147 HRS**

**GAURAV** **DP-I**
**28-07-2026**

**DAY NDA MEETING**

The National Democratic Alliance (NDA) Parliamentary Party’s weekly

strategy meeting, known as Mangal Milan, **was held today** at the Parliament House. Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, and other leaders **were present at** the meeting. The meetings are traditionally held on Tuesdays during Parliament sessions with an aim to demonstrate complete alliance unity. MPs from Trinamool's breakaway faction, the newly formed Nationalist Citizens Party of India (NCPI) **also attended** the alliance meeting. The last meeting took place on the 21st of this month when Prime Minister Narendra Modi had called for coordinated efforts by all stakeholders to prevent paper leaks in future examinations across the country. The Prime Minister had also reiterated the Government's commitment to ensuring strict action against those involved in recent NEET examination paper leaks and safeguarding the interests of the country's youth.

**ANUPAM/PH/ PRIYA/1034HRS**

**GAURAV DP-I 28-07-2026**

**NAIDU-HUB & SPOKE AVIATION**

Civil Aviation Minister K Rammohan Naidu today said that the Hub and Spoke model is expected to generate around four lakh jobs and create an additional economic activity worth 30 billion dollars by 2030. In a video message during the inauguration of the Hub-and-Spoke flight service at Sri Guru Ram Dass Jee International Airport in Amritsar, Punjab, and Mr. Naidu said the model is not just an aviation initiative but also a major economic opportunity for the country. The Minister noted that till now, Amritsar Airport had international connectivity to seven destinations. With the launch of the Hub-and-Spoke service, passengers from Amritsar will now be able to connect to around 20 international destinations, including Dubai, Singapore, Bangkok and Paris, via Delhi.

**[BYTE- K RAMMOHAN NAIDU]**

The Hub-and-Spoke flight service was inaugurated by Civil Aviation Secretary Samir Kumar Sinha. Talking to the media, Mr. Sinha said the Hub-and-Spoke model is a significant initiative for India's aviation sector. He said the government has identified major airports with international connectivity as hubs, while smaller international airports are being

developed as spokes. The Secretary said that this model has been introduced to make international travel smoother and more convenient for passengers.

**[Byte - Samir Kumar Sinha]**

**SAUMYA/PRIYA/1035 HRS**

**SJ::SUMIT MP-I 28.07.2026**

**BRICS CULTURE MEET**

The prestigious BRICS Culture Conference will be held in Bhopal, the capital of Madhya Pradesh from August 5 to 8. Culture Ministers and delegations from BRICS countries will take part in the conference. They will discuss several issues related to culture. Artists from BRICS countries will also present cultural performances at Ravindra Bhavan. During the conference the delegates will visit the Tribal Museum, the State Museum, Van Vihar and the Indira Gandhi Rashtriya Manav Sangrahalaya. A visit to the Sanchi Stupa is also proposed. Divisional Commissioner Karmveer Sharma reviewed the preparations for the conference with senior officials. He asked all departments to make arrangements that reflect India's culture and traditions. He also directed Central and State Government departments to work in close coordination. Meetings of the technical committees will be held at Minto Hall, while the main meeting of the Culture Ministers will take place at the Kushabhau Thakre Convention Centre.

**ABHINAV GOEL, BHOPAL,MAIL/0806**

**BIHAR AND ASSAM - WITHDRAW CASES**

Bihar and Assam governments have decided to withdraw cases and other legal proceedings initiated against people who participated in protests over NEET examination. Bihar's Home Department assured that it will immediately initiate the legal process to withdraw all FIRs, criminal complaints, and show-cause notices against agitators registered before 6 PM on 26th of July. Assam government has also instructed authorities to review all arrests and detentions made in connection with these cases and expedite the release of the arrested persons.

**<><><>**

**COMMONWEALTH GAMES**

In the Commonwealth Games, India's Para Shot Putter Sharmila Dhankar won the gold medal in the women's shot put F57 event, with a season-best effort of 9.81m in Glasgow. Sharmila also became India's first-ever Commonwealth Games para-athletics gold medallist.

Indian High Jumper Sarvesh Kushare also clinched a silver medal in the men's high jump event at the Scotstoun Stadium.

Moreover, weightlifters Valluri Ajaya Babu and Gyaneshwari Yadav clinched a silver each, as India enjoyed another productive day at the Games.

Shot Putter Shilpa Shyla also secured a dramatic bronze medal in the women's shot put F57 event after a successful post-match protest.

With this, India's total medal count stands at 10 including 2 Gold, 5 Silver and 3 Bronze at the Glasgow 2026 Commonwealth Games.

Meanwhile, Indian Boxer Lovlina Borgohain is already assured of a medal at Glasgow 2026 after receiving a quarter-final bye in the women's 75kg event.

**IMD**

The India Meteorological Department (IMD) has forecast very heavy rainfall today over parts of Chhattisgarh, Odisha, Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Madhya Maharashtra, Punjab, South Interior Karnataka, Uttar Pradesh, Uttarakhand and Coastal Karnataka. Meanwhile, hot and humid weather conditions are likely to persist during the day over parts of Coastal Andhra Pradesh.

**WORLD HEPATITIS DAY**

World Hepatitis Day is being observed today globally. The theme for this year is "Hepatitis: Let's Break It Down," focusing on removing financial, social, and healthcare barriers to reach the 2030 elimination goals. The date of 28 July was chosen because it is the birthday of Nobel-prize winning scientist Dr Baruch Blumberg, who discovered hepatitis B virus (HBV) and developed a diagnostic test and vaccine for the virus.

World Nature Conservation Day is also being observed today globally to raise awareness about protecting nature and conserving natural resources to save the earth from the dangers of adverse impacts of climate change. On the occasion, Lok Sabha Speaker Om Birla urged every citizen to work together to build a greener, healthier, and more sustainable future.